# మనం విశాఖపట్నం



అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

సోమవారం | 27 | జనవరి | 2025 పేజీలు: 6




## పాడేరులో వాహనాల దారులకు హెల్మెట్‌పై అవగాహన

**ఏఎస్ఆర్ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్**




అరకు నియోజకవర్గం, జనవరి 26 మనం న్యూస్: హెల్మెంట్ ధరించడం వల్ల ఉపయోగాలను, హెల్మెట్ ధరించకపోవడం వలన జరిగే అనర్ధాలు గురించి వాహనాల దారులకు ఏ ఎస్ ఆర్ జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ అవగాహన కల్పించారు. అనంతరం వాహనదారులందరూ తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు.మైనర్లకు వాహనం ఇవ్వకూడదని ఆయన సూచించారు.



76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి చే ఉత్తమ ఉద్యోగి పురస్కార ప్రశంస పత్రం స్వీకరిస్తున్న ద్వారకా జోన్ ఏసీపీ అన్నెపు నర్సింహామూర్తి

(విశాఖపట్నం, మనం న్యూస్)

## జివిఎంసి లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి.
- జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి





విశాఖపట్నం, జనవరి 26 మనం న్యూస్: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక )కార్యక్రమం' 2025 జనవరి 27 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు జనవరి 27 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.




## గ్లోబల్ పింక్ ఆర్మీ ఆధ్వర్యంలో మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్

విశాఖపట్నం, జనవరి 26 మనం న్యూస్: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం తేన్నేటి పార్కులో గ్లోబల్ పింక్ ఆర్మీ విశాఖ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు మహిళలు తమను తాము ఎలా ప్రొటెక్షన్ చేసుకోవాలన్న అంశంపై డెమో ప్రదర్శించారు. ఇండియన్ ఆర్మీకి చెందిన కమాండర్ విష్ణు కుమార్ వీరికి ఆయా అంశంలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్బంగా శ్రీమతి కొత్తపల్లి జ్యోతి మాట్లాడుతూ గ్లోబల్ పింక్ ఆర్మీ విశాఖ శాఖ ఏ లక్ష్యం తో ఏర్పాటు చేసామో అందులో భాగంగా తొలి కార్యక్రమాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. ఆత్మరక్షణ మహిళలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు పాఠశాల స్థాయి నుంచి విశ్వ విద్యాలయం స్థాయి వరకు కళాశాల ప్రాంగణాల్లో మహిళల భద్రతకు, హింసను నివారించేందుకు చట్టపరంగా ఉన్న అవకాశాలను వివరిస్తూ అవగాహనా సదస్సులు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. పిబ్రవరి 4 తేదీన ఆశీల మెట్ట వద్ద నున్న మల్ బార్ గోల్ షో రూమ్ లో మహిళలు ఆత్మ రక్షణ అంశంపై అవగహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇండియన్ ఆర్మీ కి చెందిన కమాండర్ విష్ణు కుమార్ మాట్లాడుతూ మహిళలు గతంలో కంటే ఇప్పుడు ఆత్మరక్షణ నేర్చుకోవాలని ప్రస్తుతం ప్రతి మహిళలు తమను తాము రక్షించుకొనే విధానాన్ని నేర్చుకోవడం అవసరం అన్నారు. సులువైన మెలకువలు తెలుసుకోవడం ద్వారా వారిని వారి రక్షించుకో గలుగుతారన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ మెంబెర్స్ త్రివేణి, రేణుక, సత్యకుమారి, బషిరా, గీత, ప్రత్యాష, సంధ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీకి పూలమాలలు అర్పించిన ప్రముఖులు

జీవీఎంసీలో ఘనంగా భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

జీవీఎంసీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ మరియు జివిఎంసి ఇన్ చార్జ్ కమిషనరు ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్.


(వార్త మెయిన్ లో..)



## గండి పోచమ్మ గుడికి పోటెత్తిన భక్తులు

దేవిపట్నం, జనవరి 26 మనం న్యూస్: రంపచోడవరం డివిజన్ దేవీపట్నం మండలంలో గోదావరి నది ఒడ్డున వేంచేసియున్న మాతృశ్రీ గండి పోచమ్మ తల్లి అమ్మవారిని ఆదివారం ఉదయం నుండి దర్శించుకోవడానికి సుమారు 2000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది భక్తులు ద్వారా సుమారు 16,800 ఆదాయం అమ్మవారి దేవస్థానానికి సమకూరునట్లు దేవస్థానం జూనియర్ అధికారి కే, వెంకటేశ్వర్ రావు తెలియజేసి ఉన్నారు పాపికొండల విహారయాత్రకు అధిక సంఖ్యలో బోట్లు ద్వారా పర్యాటకులు వెళ్ళారని ఈవో తెలియజేశారు.

# విశాఖ నగరంలో పలు మాంసం దుకాణాలకు జరిమాన

**240 కేజీల చికెన్, 43 కేజీల మటన్,110 కేజీల చేపలు పట్టివేత. జీవీఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్. కిషోర్ కుమార్.**

విశాఖపట్నం జనవరి 26 మనం న్యూస్: భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన మాంసం దుకాణాల నుండి అపరాధ రుసుం వసూలు చేసి, మాంసం, చికెన్, చేపలు పట్టివేయడమైనదని జీవీఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్. కిషోర్ కుమార్ తెలిపారు.

ఆదివారం జిల్లా కలెక్టర్ జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ పరిధిలో భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన చికెన్, మటన్ ,చేపలు దుకాణాలపై జీవీఎంసీ వెటర్నరీ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించడమైనదన్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్. కిషోర్ కుమార్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలో చేపలు, చికెన్, మటన్ దుకాణాలకు ఆదివారం సెలవు జీవీఎంసీ ప్రకటించినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన పలు మాంసము దుకాణాలకు అపరాధ రుసుముతో పాటు మాంసాన్ని సీజ్ చేయడమైనదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన దుకాణదారుల నుండి రూ . 16000 అపరాధ రుసుము వసూలు చేశామని, 240 కేజీల చికెన్, 43 కేజీల మటన్,110 కేజీల చేపలు, రొయ్యల దుకాణాల నుండి సీజ్ చేసి డంపింగ్ యార్డ్ లో పూడ్చివేయడమైనదని ఆయన తెలిపారు.








# చంద్రంపాలెం బాపూజీ కళా మందిరంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు!

మధురవాడ జనవరి 26 మనం న్యూస్ : చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద చంద్రంపాలెం గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో గణ తంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ నాయకుల విగ్రహాలకు పూల మాలలు వేసి వారిని స్మరించుకొని అనంతరం మధురవాడ పంచాయతీ మాజీ పర్సన్ ఇన్చార్జి పిళ్ళా లక్ష్మణ జాతీయ జెండాను ఎగురవేశారు. వక్తలు మాట్లాడుతూ గణ తంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను కొనియాడుతూ భారత రాజ్యాంగం రూపొందించిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తదితరులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా చంద్రశేఖర్ , పిళ్లా మధు, పిళ్ళా శ్రీనివాసరావు, పీస రామారావు, జగుపిల్లి నాని, పిళ్లా సత్యన్నారాయణ, బోగవిల్లి నాని, పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు గ్రామస్తులు పిళ్ళా సూరిబాబు, పి.వి.జి.అప్పారావు, జగుపిల్లి అప్పారావు, పిళ్లా పోతరాజు, దుర్గాశి రాము, పిళ్ళా అప్పన్న, పోతిన పైడిరాజు, నాగోతి తాతారావు, దుక్క వరం, పిళ్ళా రమణ, పోతిన శివ, పిళ్లా అప్పలకొండ, పిళ్లా రాజు, పిళ్లా తమ్మునాయుడు, శంకాబత్తుల సతీష్, పీస జయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# దేశభక్తితో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అధికారులు, సిబ్బంది

విశాఖపట్నం జనవరి 26 మనం న్యూస్ : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కార్పొరేట్ సంస్థ అయిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఉక్కునగరంలోని త్రిష్ణ మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని దేశభక్తితో జరుపుకున్నారు.ముఖ్య అతిథి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అదనపు ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ కె బాగ్చి జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, దేశవ్యాప్తంగా వివిధ గనులు మరియు శాఖలలో పనిచేస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగులు, ట్రేడ్ యూనియన్లు, స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్, అసోసియేషన్లు, సభ్యులకు డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అదనపు ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) బాగ్చి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాగ్చి, స్టీల్ మంత్రిత్వ శాఖలోని అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధులకు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ అధికారులు, జిల్లా పరిపాలన, విశాఖపట్నం పౌరులకు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు మద్దతు ఇచ్చిన అందరు సరఫరాదారులు, వినియోగదారులు, భాగస్వాములు, వాటాదారులు శ్రేయోభిలాషులకు బాగ్చి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎ.కె. బాగ్చి మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ప్రత్యేకమైనవి అని, దీనిలో ప్రతి భారతీయుడు గొప్పగా గర్విస్తారు అని ఎ.కె. బాగ్చిఅన్నారు. డెబ్బై ఆరు సంవత్సరాల క్రితం, ఈ రోజున, ఆదర్శవాదం మరియు ధైర్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి, మన గొప్ప నాయకులు మరియు దేశభక్తిగల సైనికులు తమ అత్యున్నత త్యాగం ద్వారా సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్రాన్ని నిర్మించారు అని వారిని కొనియాడారు. ప్రతి పౌరుడి గౌరవాన్ని మరియు దేశ ఐక్యతను ప్రోత్సహించడానికి అన్ని భారతీయ పౌరులకు వారి న్యాయం, స్వేచ్ఛ మరియు సమానత్వాన్ని పొందడం గణతంత్రం యొక్క ప్రధాన లక్ష్యం అని బాగ్చి పేర్కొన్నారు. సిబ్బంది దృఢ సంకల్పం మరియు సమిష్టి కృషి ఫలితంగా అనేక ప్రతిష్టాత్మక జాతీయ మరియు రాష్ట్ర స్థాయి అవార్డులను గెలుచుకుందని బాగ్చి అన్నారు. ఇంధన పరిరక్షణకు చేపట్టిన వివిధ చర్యలకు గానూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐరన్ స్టీల్ రంగంలో స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ గోల్ అవార్డు అవార్డు-2024, గోద్రేజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్ నుండి వరుసగా 6వ సారి నేషనల్ ఎనర్జీ లీడర్ అవార్డు వంటి అవార్డులు లభించాయి అని అన్నారు.భారత ఉక్కు పరిశ్రమలో నీటి వినియోగంలో అత్యల్పంగా కొనసాగుతోంది అని అన్నారు.మనం క్లిష్టమైన సమయంలో ఉన్నప్పటికీ, సరైన ప్రణాళికతో మరియు బృందంగా యావత్ విశాఖ ఉక్కు సిబ్బంది సమిష్టిగా పనిచేయడం ద్వారా మనం గొప్ప ఫలితాలను సాధించగలం అని, యొక్క ప్రతి ఉద్యోగి నిబద్ధత మరియు అంకితభావంతో కృషి చేస్తే బృందం మరోసారి టర్న్ అరౌండ్ విజయాన్ని సాధించ గలదని బాగ్చి ప్రఘాడ విశ్వాసం వ్యక్తం చేశారు. తిరిగి పురోగతి మరియు కీర్తి మార్గంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు.డాక్టర్ ఎస్ సి పాండే, డైరెక్టర్ (పర్సనల్), సి హెచ్ ఎస్ ఆర్ వి జి కె గణేష్, డైరెక్టర్ (ఫైనాన్స్), జి వి యెన్ ప్రసాద్, డైరెక్టర్ (కమర్షియల్), డాక్టర్ ఎస్ . కరుణ రాజు, ఐఆఖి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, సీనియర్ అధికారులు, అధికారులు, స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్, అసోసియేషన్, విప్స్ మరియు ఉద్యోగులు విశాఖపట్నం స్టీల్లో ప్లాంట్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.







# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నక్కపల్లి జనవరి 26 మనం న్యూస్: నక్కపల్లి మండలంలోని పలుచోట్ల ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రం సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలో సబ్ రిజిస్టర్ చెన్నా నర్సింహమూర్తి సిబ్బందితో కలిసి జండా ఎగురువేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో చాగదనుల పుణ్యఫలమే ఈ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడానికి కారణమని అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి జండా ఎగరవేశారు. మండల అభివృద్ధి అధికారి దెందుకూరి సీతారామరాజు జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, పలువురు నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన జనసేన పార్టీ

**ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు**



విశాఖపట్నం జనవరి 26 మనం న్యూస్: పెందుర్తి నియోజవర్గం పెందుర్తి మండలం వాలిమేరక పంచాయతీ దవ్వపాలెం గ్రామంలో శ్రీ మర్లమాంబ పండగ మహోత్సవం సందర్భంగ జనసేన పార్టీ సీనియర్ నాయకులు సియ్యాద్రి దేవుడి బాబు గన్రెడ్డి శ్రీనివాస్ గన్రెడ్డి బాలాజీ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన₹ జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు వీరితోపాటు 97 వార్డు నాయకులు సేనాపతి శంకర్రావు, మండల పార్టీ అధ్యక్షులు,కరక దేవుడు , అప్పల రాజు, అంజి బాబు, వార్డు అధ్యక్షులు సోమశేఖర్, పెన్నింటి పార్వతి, మజ్జి సూరిబాబు, డిబిఎల్ నాయుడు, సియ్యాద్రి అప్పల రాజు, అయితే సింహాచల నాయుడు గారు,కొరుగంటి కనకరాజు, ఎర్ర సత్యనారాయణ, బొడ్డుపల్లి దేముడు, గొరపిల్లి సోము నాయుడు, కాగిత ఎర్రిబాబు, గొర్లి అప్పారావు, ఆర్. ఎస్ నాయుడు , అక్కిరెడ్డి నరసింహమూర్తి, లక్కీ గోవింద్ స్థానిక నాయకులు పెందుర్తి మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, జనవరి 26 మనం న్యూస్: 51 వ వార్డ్ వైఎస్సార్ పార్టీ కార్యాలయం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు 51 వ వార్డ్ కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ ఆధ్వర్యంలో అంబేత్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. అనంతరం రెయ్యి వెంకట రమణ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. రిపబ్లిక్ డే సందర్భంగా మన భారతదేశం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామిక విలువలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తెలుసుకోవడం అనేది తప్పనిసరి. దాదాపు 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ పరిపాలన కింద మగ్గినటువంటి భారతదేశం. 1947 ఆగస్టు 15వ తేదీన సర్వ స్వతంత్ర దేశంగా అవతరించింది. స్వాతంత్ర్య పోరాటంలో వేలాది మంది భారతీయులు అశువులు బాశారు. తమ ప్రాణాలను త్యాగం చేశారు. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ వంటి స్వాతంత్ర సమరయోధుల నేతృత్వంలో జరిగిన స్వతంత్ర పోరాటంలో భారతదేశం స్వాతంత్రం పొందింది.ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన దేశాల్లో ఒకటైన భారతదేశం ప్రజాస్వామ్య దేశంగాను, లౌకిక రాజ్యాంగానూ, గణతంత్ర రాజ్యాంగానూ అవతరించ డానికి ప్రధానంగా మన భారతదేశం రూపొందించుకున్న భారత రాజ్యాంగం ఈ దేశాన్ని ఎలా పరిపాలించాలో ప్రపంచంలో భారతదేశం ఒక అత్యున్నత ప్రజాస్వామ్య విలువలు కలిగిన దేశంగా ఎలా నిలబడాలో మనకు మార్గదర్శనం చేసింది.అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి తిరుమలరావు,కరిమి రెడ్డి శ్యామ్,ధర్మావతి,రాణి, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ బిజెపి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుక



విశాఖపట్నం, జనవరి 26 మనం న్యూస్:విశాఖపట్నం బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు ఆధ్వర్యంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి. విష్ణుకుమార్ రాజు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివీఎన్ మాధవ్, సురేంద్ర మోహన్, నాగేంద్ర, సుహాసిని ఆనంద్, దిలీప్ వర్మ, బిజెపి జిల్లా మండల మరియు వార్డు అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ఉత్తమ ఉద్యోగి పురస్కార ప్రశంస పత్రం స్వీకరిస్తున్న చెలమల శెట్టి వెంకట రమణ

విశాఖపట్నం జనవరి 26 మనం న్యూస్: 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి చే ఉత్తమ ఉద్యోగి పురస్కార ప్రశంస పత్రం స్వీకరిస్తున్న చెలమల శెట్టి వెంకట రమణ, కార్యనిర్వాహక ఇంజినీర్, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, వెంకట రమణ అమ్మవారి అప్పన్న స్వామి వారి సేవయే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాలలో టీటీడీ వారి నిధులతో నిర్మిస్తున్న సుమారు 350 దేవాలయాల నిర్మాణానికి వీరు శారధ్యం వహిస్తానన్నారు. ఇందులో సుమారు 240 దేవాలయాలు ప్రారంభోత్సవ దశలోనూ మిగతా 110 దేవాలయాలు నిర్మాణదశ లోను ఉన్నాయని తెలియ జేశారు.వీరు గతంలో కూడా దేవాదాయ శాఖవారిచే పలు పురస్కారాలు స్వీకరించి ఉన్నారు. వీరికి రాష్ట్ర దేవాదాయ శాఖ ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటి సభ్యులు అమ్మవారి దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు వీరికి అభినందనలు తెలియజేశారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్ ఓ జమ్మన్ భాషా



పెదబయలు జనవరి 26మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు, డి ఎం అండ్ హెచ్ ఓ జమాన్ భాషా ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ : ప్రతి ఒక్క పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలనిసూచించారు,దేశాన్ని మర్చిపోవద్దు, మన దేశ చరిత్రను అందరు కొనియాడాలని అన్నారు, పెదబయలు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ అన్ని శాఖధికారులు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఓ వెంకట్రావు, పి హెచ్ ఎన్ పార్వతి, ఎల్టి నీలకంఠం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# దేశాన్ని ఆవిష్కరించడానికి గణతంత్ర వేడులు బలోపేతం చేస్తాయి

**డాక్టర్ కందుల నాగరాజు**

గణతంత్ర దినోత్సవ వేడుక రాజ్యాంగ విలువలను కాపాడుతుందని, బలమైన, సంపన్నమైన భారతదేశాన్ని నిర్మించడానికి జరుగుతున్న ప్రయత్నాలను ఇది మరింత బలోపేతం చేస్తుందని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. వన్ టౌన్ లో గల శ్రీ వాసవి కాలేజి ప్రాంగణంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ మన జాతీయ స్వేచ్ఛా పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సోదరభావం గొప్ప ఆదర్శాలకు పునః అంకితం చేయబడిన రోజని అభివర్ణించారు. ఈ పవిత్రమైన రోజున దేశ నిర్మాణం కోసం మనల్ని మనం తిరిగి అంకితం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు.







భారత స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, దేశ ప్రజలందరూ ప్రజాస్వామ్యపు నీడలో సురక్షితంగా, సుభిక్షంగా జీవించడానికి వీలుగా రూపొందిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభవేళని కొనియాడారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం. వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర విజన్ 2047ల లక్ష్యసాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి చేద్దామని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ నిర్మాతల దార్శనికతను గౌరవిస్తూ, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, ఐక్యత పట్ల దేశం నిబద్ధతను ప్రతిబింబిస్తుందనితెలిపారు. ఈ రోజు భారతదేశ ప్రజాస్వామ్య ఆదర్శాలు, సాంస్కృతిక వారసత్వానికి నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగంలో పొందుపరచబడిన సూత్రాలను నిలబెట్టడానికి, గౌరవించడానికి ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ కెవి గుప్త, సెక్రెటరీ జీవివి స్వామి, ట్రజరర్ పూసర్ల బంగారు శెట్టి,వాసవి క్లబ్, వనిత ఫెమినా వాసవి క్లబ్ నారి 2020 ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డాక్టర్ కందుల నాగరాజు చేతులు మీదుగా మెమెంటోలను అందజేశారు.

# మధురవాడలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అనంతరం వై ఎస్ ఆర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన పార్క్ ను ప్రారంభించిన కార్పొరేటర్**

మధురవాడ జనవరి 26 మనం న్యూస్ : జీవీఎంసీ 5 వ వార్డ్ పరిధి వైయస్సార్ నగర్ కాలనీలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్యం వచ్చిన అనంతరం అస్తవ్యస్థంగా ఉన్నా వ్యవస్థను సన్మార్గంలో పెట్టడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో భారత రాజ్యాంగం ను తయారు చేసుకొని ఇదే రోజు ఆచరణలో పెట్టుకోవడం జరిగిందని అందుకే ఈరోజు గణతంత్ర దినోత్సవం గా నిర్వహించుకుంటున్నము అని ఆమె అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాల ద్వారానే దేశ పరిపాలన సార్వభౌమ అధికారం జరుగుతుందని రాజ్యాంగాన్ని అనుసరించే పాలన జరుగుతుందని, అందుకే భారత రాజ్యాంగం మనకు ఎంతో పవిత్రమైనదని ఆమె అన్నారు. అనంతరం వైఎస్ఆర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన పార్కును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి పిల్లలు పెద్దలకు మిఠాయిలు పంచిపెట్టి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వార్డ్ అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ, భీమిలి బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డ్ ప్రధాన కార్యదర్శి ఈగల రవికుమార్, ముచ్చి రామనాయుడు, వియ్యపు నాయుడు, కాలనీ నాయకులు ఓలేటి శ్రావణ్, వంక నూకరాజు, మోకర రవికుమార్,మోహన్ రావు, హరికృష్ణ, ఈమంది రాజు,విజయ్,విష్ణు, కటారి సురేష్, లక్ష్మణరావు, మదీనా,వీర్రాజు, జ్ఞానేశ్వరరావు, మాధవ, వాసు, గీత, ప్రమీలదేవి, వెంకట సత్యనారాయణ, శివ, రాంబాబు, నల్లాన ఆనందరావు కాలనీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం

**కే వి పి ఎస్, దళిత సంఘాల నేతలు..**



మధురవాడ జనవరి 26 మనం న్యూస్: కేవీపీఎస్, మధురవాడ దళిత సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్నీ కొమ్మాది గ్రామంలో జరుపు కున్నారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్)జిల్లా ఉపాధ్యక్షులు సియ్యాద్రి పైడితల్లి,ఎస్ పైడి రాజు ఆవిష్కరించారు.అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మధురవాడ దళిత సంఘాల నాయకులు సియ్యాద్రి కనకరాజు, కే వి పి ఎస్ మధురవాడ జోన్ కార్యదర్శి జి కిరణ్,నాయకులు ఎస్ పైడిరాజు పువల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వక్తలు మాట్లాడుతు,మన అందరం చరిత్రను తెలుసు కోవడం చాలా అవసరం అని అన్నారు.ఇప్పుడు పరిపాలన చేస్తున్న బీజేపీ వాళ్లకు రాజ్యాంగం పైన గౌరవం,భాద్యతలు లేవని అన్నారు.రాజ్యాంగం లో అంబేద్కర్ చెప్పిన విధంగా దేశంలో సంపద అందరికీ సమానంగా ఉపయోగించాలని చెప్పారని తెలియ చేసారు. దానికి విరుద్ధంగా సంపద కేంద్రీకరణ పెరిగింగిందని అన్నారు.కొంత మంది దోపిడీ వర్గాల చేతిలో పోగు పడే విధంగా బీజేపీ నేతలు చేస్తున్నారని.అది తప్పు అని చెప్పే వాళ్ళను జైళ్లలో పెట్టి,నిర్బంధించి బయ పెట్టాలని చూస్తున్న మోడీ,అమిత్ షా లకు రాజ్యాంగం పై గౌరవం లేదని అన్నారు.అందుకే రాజ్యాంగం పైన నడుస్తున్న లోకసభలో అమిత్ షా మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై అవమాన కరంగా మాట్లాడారని అన్నారు.దీనిని ఎంత మాత్రం మనం సహించకూడదని ప్రజలను కోరారు.రాజ్యాంగ హక్కులు కాపాడు కోవలసిన భాధ్యత మన అందరి పైన ఉందని,అటువంటి కృషిని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి ఐ టీ యు నాయకులు డీ అప్పలరాజు,సి హెచ్ శేషు బాబు,ఎస్ గౌరీ,కే శ్రీను, విఘ్ను,తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల పతాక యాత్రకు సిద్ధమవుతున్న సిపిఎం




చింతూరు, జనవరి 26 మనం న్యూస్: చింతూరు సబ్ డివిజన్ పరిధిలోని విలీన మండలాల ప్రజల ఆర్తనాధాలకు చెల్లించి సిపిఎం పార్టీ పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంతాల్లోని నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలనే డిమాండ్ చేస్తూ, సిపిఎం నాయకత్వం పతాక యాత్రను చేపడుతోంది. ఈ నెల 29న మొదలుకానున్న ఈ యాత్ర సిపిఎం రాష్ట్ర మహాసభలకు పునాది గా భావిస్తూ, సిపిఎం మహాసభలు ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు నెల్లూరులో జరుగనున్న నేపథ్యంలో, విలీన మండలాల ప్రజలు ప్రధాన అంశమైన పోలవరం నిర్వాసితుల కోసం ప్రధాన యజెండాగా రాష్ట్రవ్యాప్తంగా మరో ఐదు ప్రధాన సమస్యలపై చర్చించాలని సిపిఎం నిర్ణయించింది. సిపిఎం మాజీ ఎంపీ మధు నేతృత్వంలో నిర్వహించబడనున్న ఈ పతాక యాత్ర చింతూరు నుంచి ప్రారంభమై, బొజ్జరాయిగూడెం, చట్టి చింతూరు, కోడేరు మీదుగా విఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలాల మీదుగా సాగుతుంది. చింతూరు ప్రధాన కేంద్రంలో నిర్వహించబోయే సభను నిర్వాసితులు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పిలుపునిచ్చారు. మండల కమిటీ సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ, 'ప్రభుత్వాలు మారుతున్నా పోలవరం నిర్వాసితుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు నమ్మకంతో ఓటు వేశారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా పనిచేసి, నిర్వాసితులకు న్యాయం చేయాలి. పోలవరం ప్రాజెక్టు నిధులకే ప్రాధాన్యత ఇవ్వడం తప్ప, నిర్వాసితుల భవిష్యత్తుపై చర్యలు కనిపించడం లేదు,' అని మండిపడ్డారు.

**నిర్వాసితుల సమస్యలపై దృష్టి:**

ఈ యాత్రలో నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక అధ్యయనం చేసి, రాష్ట్ర మహాసభల్లో చర్చించి సరైన చర్యలు తీసుకునే విధంగా నిర్ణయాలు తీసుకుంటా మని కిరణ్ తెలిపారు. మూడు సంవత్సరాల కాలంలో ఈ సమస్యలపై కేంద్రమంత్రి స్థాయిలో ఒత్తిడి తీసుకు రావడమే లక్ష్యమని చెప్పారు.కార్యక్రమానికి ముర్రం రంగమ్మ , సిపిఎం నాయకులు పల్లపు వెంకట్, మల్లం సుబ్బమ్మ, మడకం చిన్నయ్య, పాండు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.






# పశువుల శాలలో రెండు ఎడ్లు దగ్ధం

అరకు నియోజకవర్గం జనవరి 26 మనం న్యూస్: అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం గడ్డికించుమండ సచివాలయ పరిధి గల బారామసి పంచాయతీ నీలంపుట్టు గ్రామంలో పలాసీ పిన్నయ్య పశువుల శాలలో శని వారం రాత్రి కాలిపోవడం జరిగింది, రెండు ఎడ్లు సుమారు 80,000 రూపాయలు విలువ చేస్తుంది, ఎడ్లు కాలిపోవడంతో కుటుంబం కన్నీరు మున్నీరు అయ్యారు, ఈ విషయం తెలుసుకొని స్థానిక సర్పంచ్ లక్కే రూప దేవి కూటమి నాయకులు హుకుంపేట మండల ప్రెసిడెంట్ కొర్ర తులసి రావు, ఉమ్మడి విశాఖ జిల్లా కార్యనిర్వాహన కమిటీ సభ్యులు పరదాని సురేష్, మజ్జి నాగేష్, పొట్టంగి బాబురావు, బోయిన త్రినాధ రావు, కిల్లో రమేష్, సచివాలయ సిబ్బంది భారమసి పంచాయితీ సెక్రటరీ పరమేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ పరశురాం, ఒక ఎద్దు చనిపోయింది. మరొక్క ఎద్దు కు చికిత్స చేస్తూ ఎద్దు పరిస్థితి పూర్తిగా కాలిపోవడంతో బతికే అవకాశాలు లేకపోవడంతో పశువు వైద్య డాక్టర్ తో ఫోన్లో సంభాషణ చేయడం జరిగింది. కూటమి నాయకులు ఇన్సూరెన్స్ పాలసీ ఏదో విధంగా కల్పించామని కోరడం జరిగింది.



# ఆరో వార్డు బిజెపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మధురవాడ జనవరి 26 మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ పి ఎం పాలెంలో 6 వ వార్డు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలో గల 6,8 రెండు వార్డుల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకలను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు కె ఎన్ పి చక్రవర్తి పాల్గొని గణతంత్ర దినోత్సవ విశిష్టతను గూర్చి సుదీర్ఘంగా అందరికీ తెలియ వచ్చేలా ప్రసంగించారు. సమావేశంలో కెనడా పౌరుడు చింతలపాటి సత్యం రాజు పాల్గొనగా ఆయనను చక్రవర్తి సాదరంగా అహ్వానించి ముఖ్య అతిథిగా అభివర్ణించి సత్కరించారు. డిల్లీలో జరుగుతున్న కార్యక్రమానికి ఇండోనే షియా అధ్యక్షుడు ప్రభోవో శుభియాంటో వస్తే ఇక్కడ అతిది మీరే అని కొనియాడారు. సత్యం రాజు గత ఆనేక దశాబ్దాలుగా కెనడా లో ఉంటూ కెనడా పౌరసత్వం తీసుకున్నారు. తదనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో సత్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. మండల బిజేపి అద్యక్షులు సి హెచ్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి హెచ్ మోహనరావు, 6 వ వార్డు అద్యక్షులు జి ఆర్ ఎస్ ఎన్ రాజు, పోర్ట్ బి ఎం ఎస్ ప్రధానకార్యదర్శి రవిశంకర్, ఎ సురేంద్రకుమార్, పి శ్రీనివాస్, చంద్రశేఖర్ రాజు, రాంబాబు, కోస్ట్ రఘు, ఫణీంద్ర తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతూరులో శబరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండావందన మహోత్సవం

చింతూరు, (మనం న్యూస్) జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చింతూరులోని శబరి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జెండావందన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా బిజెపి మండలాధ్యక్షుడు డి.వి.ఎస్. రమణారెడ్డి హాజరై ఈ పండుగ వాతావరణాన్ని మరింత హల్లాదకరంగా మార్చారు, కాగా భారత జాతీయ పతాకాన్ని శబరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జెండా వందన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, 'ఈ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్ములు, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్ వంటి మహనీయులు చేసిన త్యాగాలు చిరస్మరణీయాలు. వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ





దేశభక్తిని పాఠంగా తీసుకోవాలి,' అని పిలుపునిచ్చారు. శబరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మస్తాన్ జానీ, కార్యదర్శి సత్యప్రసాద్ నేతృత్వంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. చింతూరు ప్రధాన నగరంలో దేశభక్తి వాతావరణం నెలకొన్న ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు శబరి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, కుమార్, రవి తదితరులు పాల్గొని జెండావందన కార్యక్రమానికి వన్నె తెచ్చారు. అందరూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి గురించి ప్రసంగించారు .





## రేగులపాడులో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

చింతూరు, జనవరి 26 మనం న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం రేగులపాడు పంచాయతీ పరిధిలోని బొౖజ్రాయి గూడెం పాఠశాల, రేగులపాడు సచివాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ (ఎస్టి సెల్) సోడే మధుసూదన్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యం లాంటి విలువలను మన రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ విలువలను అర్థం చేసుకుని జాతీయ సమైక్యత కోసం యువత కృషి చేయాలని ఆయన సూచించారు.విద్యార్థులు తమ గేయాలు, నృత్యాలు, ప్రదర్శనలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దేశభక్తి పాటలు, సాంస్క ృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వేడుకలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప, కుమారి, ఎంపీటీసీ కొమరం పెంటయ్య, సోడే వీరభద్రం, మోసం రాము, గడ్డలు భీమయ్య, బుగ్గ ముత్తయ్య, పేద రాజు, పైద ప్రసాద్, గుండం రాజు, కురుసం ప్రసాద్, భోగ భద్రయ్య, బొగ్గ అనిల్, జీవరత్నం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏయు ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆరట్స్ అండ్ కామర్స్ కళాశాలలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు**

విశాఖపట్నం జనవరి 26 మనం న్యూస్ : ఆరట్స్ అండ్ కామర్స్ కళాశాల ఆవరణలో జరిగిన ఈ వేడుకలో ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో బోధన, బోధనేతర సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

(నక్కపల్లి, జనవరి 26 మనం న్యూస్)

మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో సచివాలయాలు కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యాలయాలు వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహాత్ముల విగ్రహాలకు పూలమాలనేసి ఘనంగా నివాళులర్పించారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ కార్యాలయం వద్ద ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, 50 పడకల ఆసుపత్రి వద్ద సూపర్నెంట్ జయలక్ష్మి, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్టర్ అన్నే నరసింహమూర్తి, నక్కపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ కె. కుమార్ స్వామి, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ సువర్ణ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపల్ రత్తయ్య, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ శ్రీదేవి, కేజీబీవీ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ సలీమా, నక్కపల్లి సచివాలయం వద్ద కార్యదర్శి మూర్తి లతోపాటు మండలంలోని జిల్లా పరిషత్, ఎలిమెంటరీ పాఠశాలలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముల త్యాగ ఫలితంగా సాధించిన ఈ గణతంత్ర దినోత్సవాన్ని మనం జరుపుకోవడం సంతోషంగా ఉందని, ఆ మహాత్ముల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేసినప్పుడు సమాజాన్ని ముందుకు నడిపించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్త్సు సన్నీ బాబు, ఎంఈఓ నరేష్, డిటి అన్నాజీరావు ,ఎలక్షన్ డిటి నారాయణరావు, ఇన్చార్జ్ ఆరై కన్నబాబు, జూనియర్ అసిస్టెంట్ మూర్తి ,ఎనర్జీ ఏపిఎం భాగ్యలక్ష్మి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు( పెంకుల రాజు) తదితరులు పాల్గొన్నారు.





## పలువురు అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసిన కలెక్టర్ విజయ్ కృష్ణ

నక్కపల్లి, జనవరి 26 మనం న్యూస్: ఎన్నడూ ఊహించని విధంగా ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నక్కపల్లి మండలానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకునే పంట..! విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించడం పట్ల గుర్తింపు పొందిన నక్కపల్లి తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఎంఈఓ నరేష్ ,మండల సర్వేయర్ పొడగట్ల సత్తిబాబు, సర్వేర్ శోభ, వీఆర్వోలు రమేష్ (వేంపాడు )మణికంత (రాజయ్యపేట )లు ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నక్కపల్లి మండలంలో పనిచేస్తున్న అధికారులకు అవార్డులు రావడం పట్ల మండలానికి చెందిన ప్రతిపక్ష, కూటమి నాయకులు, పలువురు అధికారులు వారిని అభినందించారు.

